నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం 16 ఫిబ్రవరి 2023

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-వర్ని

వర్ని మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సర్పంచ్ బొడ్డెల్ల సత్యనారాయణ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడబిడ్డల కుటుంబాలు అప్పులపాలు కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెద్ద నర్సింహులు, ఎర్రన్న లింగేశం, సాయిలు, రామగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బోర్గాంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో సర్పంచ్ పార్వతి సాయిరెడ్డి, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, ఎంపీటీసీ రుక్మిణి అధ్వర్యంలో సీసీ రోడ్డును బుధవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద నాలుగు లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులతో శ్మశానానికి వెళ్లే రోడ్డు పనులను చేపట్టినట్లు వివరించారు. కాంట్రాక్టర్ నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోచ్‌తో ఉద్దన్, స్థానిక నాయకులు సంతోష్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి పార్టీలు..

- ఎన్నికల యేడాదితో అప్రమత్తం..
- అభివృద్ధి పనులపైనే బీఆర్ఎస్ ఆశలు
- వైఫల్యాలపై విపక్షాల టార్గెట్
- హాత్‌సేహాత్ జోడోలో కాంగ్రెస్ బిజీ
- ప్రజాగోస-బీజేపీ భరోసాలో కమలనాథులు

ఎన్నికల యేడాది, ముందస్తు ఊహగానాల నేపథ్యంలో రాజకీయ పార్టీలు చురుగ్గా వ్యవహరిస్తున్నాయి. నిత్యం ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నాయి. అభివృద్ధి పనులను బీఆర్ఎస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యత్నిస్తుంటే.. అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విపక్షాలు బిజీ అయ్యాయి. దీంతో జిల్లాలో మళ్లీ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.

హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా మారింది. గత ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డిలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ఆ పార్టీ జయకేతనం ఎగరేసింది. అయితే ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ నుంచి జాజుల సురేందర్ గెలిచినప్పటికీ.. ఆ తరువాత ఆయన కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో ఉమ్మడి జిల్లా అంతా గులాబీ పార్టీ కైవసం చేసుకున్నట్లు అయ్యింది. గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందస్తుగా వెళ్లడంతో నవంబర్‌లో ఎన్నికలు జరిగాయి. అయితే గతంలో మాదిరిగా ఈ సారి కూడా ముందస్తుగానే ఎన్నికలకు వెళ్లారనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే మార్చి-ఏప్రిల్ నెలలో ఏ రాజకీయ పరిణామమైనా చోటుచేసుకోవచ్చనే ప్రచారం రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. దీంతో అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఛరిష్మా ఉన్న బలమైన నేతలు లేకపోవడం బలహీనంగా మారింది. ఆ పార్టీకి కేడర్ ఉన్నప్పటికీ... నేతలు కరువయ్యారు. దీన్ని అధిగమించేందుకు ఆ పార్టీ హాత్‌సేహాత్ జోడో కార్యక్రమం చేపట్టింది. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో బిజీగా ఉన్నారు.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పట్టుసాధించేందుకు తహతహలాడుతున్న కమలనాథులు సైతం... ఈ సారి ఎన్నికల్లో నల్ల చాటాలి భవిష్యిస్తున్నారు. ప్రజాగోస-బీజేపీ భరోసా పేరిట ఇప్పటికే ప్రజల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు. బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లోని ద్వితియశ్రేణి నాయకత్వంపై దృష్టి సారించి జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో పట్టు సాధించేందుకు యత్నిస్తున్నారు. నిజామాబాద్ అర్బన్‌తో పాటు ఆర్మూర్, బోధన్, కామారెడ్డి, ఎల్లారెడ్డిలో పట్టు సాధించాలని గత కొంత కాలంగా ప్రయత్నిస్తున్నారు. అయితే బీజేపీ కేంద్ర నాయకుల ప్రాపల్యాలు.. బజ్జేలో రాష్ట్రానికి పెద్దగా కేటాయింపులు చేయకపోవడంతో ప్రజల్లోకి వెళ్లడంలో కొంత ఇబ్బందులు వడుతున్నారు. ఈ అంశాలనే బీఆర్ఎస్ నేతలు ప్రధానంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

ఇక బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి, సంక్షేమ పనులపై గంపెడాశలు పెట్టుకున్నారు. కాలియస్థాయిలో బీఆర్ఎస్‌ను ప్రకటించడం.. తెలంగాణతో పాటు ఇతర మహారాష్ట్రలోని నాందేడ్‌లో సభ విజయవంతం చేయడంతో ఆ పార్టీ శ్రేణుల్లో కొంత ఉత్సాహం నెలకొంది. అయితే ప్రభుత్వం రుణమాఫీలో, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగభృతి, విద్యుత్తు ఛార్జీలు పెరుగుదల తదితర అంశాలు ఆ పార్టీని ప్రజల్లో కొంత వ్యతిరేకతకు కారణమయ్యాయి. అయితే రుణమాఫీ, ఆసరా పింఛన్ల, దళితబంధు తదితర సంక్షేమ కార్యక్రమాలు ఆ పార్టీని గట్టునెక్కిస్తాయని నేతలు భావిస్తున్నారు.

కేసీఆర్ నాయకత్వం కోసం
ప్రజలు ఎదురుచూస్తున్నారు

- రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-బిచ్కుంద

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వనరులను సద్వినియోగం చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిచిందని, బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తర్వాత దేశ ప్రజలు కేసీఆర్ నాయక త్వాన్ని కోరుకుంటున్నారని రాష్ట్ర శాసనసభా పతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూ.12కోట్ల నిధులతో నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులను జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండేతో కలిసి ప్రారంభించారు. అనంతరం మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముదుగుల సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల లలు వేసి సేవాలాల్ చూపిన నన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 2014 నుంచి ఇప్పటివరకు 450 కోట్ల నిధులతో వంతాయి తీరాజ్, ఆర్‌అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఇబ్బడి పాలించిన ఎమ్మెల్యేలు 'అయారామ్ గాయారాం' లాగా వస్తూ వెళ్లిపోయారని నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని తెలిపారు. స్థానిక వ్యక్తి, విద్యావంతుడు, ఇంజనీరింగ్ చదివిన ఎమ్మెల్యే హనుమంత్ షిండే స్థానిక సమస్యలు, ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దళవారీగా అభివృద్ధి చేశారన్నారు. రైతులు ఈ ప్రాంతంలో ఎక్కువగా సోయా పంటలు పండిస్తారని రైతుల మేలు చేకూర్చే విధంగా సోయాబీన్ విత్తన తయారీ కర్మాగారం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఇల్లు లేని వారికి వంద గజాల ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి రూ.3లక్షలు ప్రభుత్వం ద్వారా అందజే యనున్నట్లు తెలిపారు. నా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రజలు మేలుకోరే కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. తెలంగాణలో అమలవు తున్న పథకాలను పక్క రాష్ట్రాల ప్రజలు కోరుకున్నారని అన్నారు.

స్టానింగ్ కమిషన్ ద్వారా అవార్డులు అందుకున్నాం : జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్

గతంలో కంటే 2014 తర్వాత తెలంగాణలోని గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, సెంట్రల్ స్టానింగ్ కమిషన్ ద్వారా ఆవార్డులు కూడా వచ్చాయని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తర్వాత ఆబ్ కీ సర్కార్ కిసానోంకి సర్కార్ అనే స్లోగన్‌తో ముందుకు వెళ్లన్నామని, దేశంలోని పార్లమెంట్ సభ్యులు తెలంగాణలో అమలవు తున్న పథకాలను తనతో చర్చిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి కోసం బిందెలు పట్టు వెళ్లాల్సి వచ్చేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించి సమస్య తీర్చామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థ రంగంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పైపు పయనిస్తుందని అన్నారు.

రాజకీయ జీవితాన్ని ఇచ్చింది పోచారం శ్రీనివాస్‌రెడ్డి : ఎమ్మెల్యే హనుమంత్ షిండే

జుక్కల్ నియోజకవర్గంలో ఒక మారుమూల గ్రామంలో పుట్టి ఇంజనీరింగ్ వరకు చదువుకొని ఉద్యోగం చేస్తున్న తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన గురువు రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అని జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే అన్నారు. గత 15 సంవత్సరాల క్రితం జుక్కల్ నియోజకవర్గంలో ఆరాకీయ రాజకీయం ఉండేదని తెలంగాణ ఏర్పడిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి నిధులు సమకూర్చి అభివృద్ధి వథంలో నడిపిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రూ.250 కోట్లతో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణం పూర్తి కాగా 150 కోట్ల నిధులతో 56 గ్రామాల్లో బీటీ రోడ్డు నిర్మాణం చేసుకున్నామన్నారు. మంజీర నదిపై రూ.100 కోట్ల నిధులతో బ్రిడ్జ్‌మ్‌ల నిర్మాణం చేపడ్డానట్లు తెలిపారు. నియోజకవర్గంలో 20 శాతం పనులు ఇంకా మిగిలిపోయి ఉన్నాయని నమాముఖంగా మిగిలిపోయిన పనులు మంజూరు కోసం శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, బాన్సువాడ ఆర్డీవో రాజాగౌడ్, టీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, జుక్కల్ పసిడి మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి, ఎంపీపీ ఆళోక పటేల్, జెడ్పీటీసీ భారతిరాజు, నాయకులు ప్రకాశ్‌రెడ్డి, సాయిగౌడ్, రైతు సమాకార సంఘం అధ్యక్షులు శ్రీకాంతాబాలాజీ, వెంకట్రామ్ రెడ్డి, బసవరాజ్ పటేల్, బొల్లి గంగాధర్, నీలు పటేల్, జుక్కల్ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

16న శనగ పంట కొనుగోలు కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మద్నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఈ నెల 16న గురువారం ఉదయం 11 గంటలకు శనగ పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, విండో కార్యదర్శి బాబురావు తెలిపారు. బుధవారం సింగిల్‌విండో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. శనగ పంట రైతులు ప్రయివేట్ పరంగా దళారులకు అమ్ముకొని మోసపోవద్దని మద్దతు ధర కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మద్దతు ధర కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి మద్నూర్ మండలంలోని ఎంపీటీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, వ్యవసాయాశ్ అధికారులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని తెలిపారు. మద్దతు ధర కొనుగోలు కేంద్రానికి శనగ పంట తీసుకువచ్చే రైతులు వ్యవసాయ అధికారులు అందించే ధ్రువీకరణ పత్రాలతో రావాలని వారు రైతులను కోరారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరం..

రైతులు పండించిన శనగ పంటకు మద్దతు ధర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సంగ్ రైతు అధ్యక్షులు చాట్ల గోపాల్ ఆధ్వర్యంలో వారం రోజుల క్రితం మద్నూర్ మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టగా.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపింది. దీంతో ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు కేంద్రాలను శనగ పంట రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు.

కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో దేవన్‌పల్లి గ్రామ శివారులో కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమమల సత్యనారాయణ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పలు సంఘాల వారిగా కమ్యూనిటీ భవనాలు కోసం నిధులు మంజూరు అయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే వనులు ప్రారంభమవుతాయని అన్నారు. 9వ వార్డు పరిధిలోని సోమారిపేట్ దారిలో గల ఈద్గా అభివృద్ధి కోసం రూ.2లక్షలు, కొమిర మనీకేరు రూ.5లక్షలు, జమ మస్జిద్‌కు రూ.5లక్షలు, ముత్యాల పోచమ్మ ఆలయంలో సీసీ రోడ్డు కోసం రూ.5 లక్షలు, దేవంవల్లిలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.10లక్షలు, పోసంవల్లికి రూ.10లక్షలు, వైద్య సంఘం కమ్యూనిటీ భవనానికి రూ.10లక్షలు, బాలాజీనగర్ తాండాకు రూ.10లక్షలు, రజక సంఘానికి రూ.10లక్షలు, గౌడ సంఘానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. టెండర్ పూర్తి కాగానే వనులు ప్రారంభమవుతాయని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల సాయిలు, భూంగారి రాము, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అదిమూల సతీష్, నాయకులు శ్రావణ్‌కుమార్, ఇమ్రాన్ సాజిద్, రాజయ్య కర్ణం అరవిందగౌడ్, రమేష్ తదితరులున్నారు.

ప్రమాదాల నివారణకే స్పీడు గన్‌ల ఏర్పాటు

- ఎస్ఐ సుధాకర్

నవతెలంగాణ-దోమకొండ

ప్రమాదాల నివారణకే స్పీడు గనులను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. బుధవారం మండలంలోని ఆంచూర్ గ్రామ శివారులో ఎస్ఐ ఆధ్వర్యంలో వాహనదారుల భద్రత కోసం స్పీడ్ గన్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ.. స్పీడ్ గనులను ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం అతివేగంతో వెళ్లడం వలన చాలా చోట్ల ప్రమాదాలు, యాక్సిడెంట్లు ఆవుతున్నట్లు వారు తెలిపారు. దీనివలన చాలా శాతం ప్రమాదాలు రోడ్డుమీద పడుతున్నాయని తెలిపారు. వాహనదారులు, ప్రజల భద్రత కోసం ఈ స్పీడ్ గనులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాహనదారులు స్పీడు 60 లోపు మాత్రమే వెళ్లాలని సూచించారు. అతివేగంతో స్పీడును ఆతిక్రమించి అతివేగంతో వెళితే వారికి జరిమానాలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సామ్రాట్ చేతన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత మద్యానికి దూరంగా ఉండాలి

- ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

యువత మద్యానికి దూరంగా ఉండాలని.. మద్యానికి అలవాటు పడి జీవితాని పాడుచేసుకోవద్దని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. మత్య పదార్థాల నివారణపై కొల్లెర్ ఆటేలా మేరకు మండలంలోని ప్రభుత్వ జూనియర్, నలంద జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎల్లారెడ్డి ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. కౌమార దశలో యువత గంజాయి, ఖైనీ, మత్య పానీయాలకు అలవాటు పడి నేరస్తులుగా మారి జీవితాన్ని పాడు చేసుకోవద్దన్నారు. ఇటీవల కాలంలో గంజాయి స్మగ్లింగ్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులే నేరస్తులుగా జైలు పాలయ్యారని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు సైబర్ క్రైమ్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడితే కలిగే అనార్థాలను వివరించారు. యువత మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఐ గజేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లలో ఇంటర్‌నెట్ వాడడం ఎక్కువైందని, అవసరమితంగా వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన వడుతున్నారన్నారు. సైబర్ క్రైంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సైనర్ద్ర దివ్యశ్రీ వాహనాలు నడిపితే యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ సీఐ మొహ్మద్ షకీర్ అహ్మద్ మాట్లాడుతూ.. విద్యార్థులు మత్య పదార్థాలకు, మదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భరత్, పోలీసులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు

నవతెలంగాణ-భిక్కనూర్

బిక్కనూర్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని పట్టణ సర్పంచ్ తునికి వేణు అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పట్టణానికి చెందిన మాజీ వార్డు ప్రాసికూట్ గాజుల బిక్షపతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రవేరీ గోడను ఆక్రమించి ఇంటిని నిర్మించి, ఇవ్వమని పట్టణ అభివృద్ధి కొరకు మురికి కాల్వల నిర్మాణం కోసం స్థచ్ఛందంగా తమ ఇండ్లను కూల్చి వేసుకుంటుంటే పాలకవర్గం తీర్మానంపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తాము పంచాయతీరాజ్ చట్టం ప్రకారమే మురికి కాల్వల నిర్మాణం చేపట్టామని, తన అభివృద్ధికి సహకరించాలంది పోయి తన స్వార్థం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న తమపై, పాలకవర్గ సభ్యులపై చేసిన ఆరోపణలను బహిరంగంగా వెనక్కి తీసుకోవాలన్నారు. రోడ్డకు ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డ భవనాల శాఖకు సంబంధించిన స్థలం ఉంటుందని, వారి స్థలాన్ని వదిలిపెట్టి 5 ఫీట్ల గ్రామపంచాయతీ మురికి కాల్వల నిర్మాణం కోసం నిర్మించుకోవడం చట్టంలో రాసి ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆశయ సాధనకు అడ్డుపడకుండా పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ విప్ సహకారంతో పట్టణంలో మురికి కాలువలు లేని చోట మురికి కాలువలు నిర్మిస్తామని, తెలంగాణ ఉద్యమంలో తాను ఒక్కడినే పాల్గొన్నట్లు ప్రచారం చేసుకోవడం సరికాదని, తాను నిస్వార్థంగా పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ విప్ సహకారంతో కృషి చేస్తున్నానని, పట్టణ ప్రజలే అభివృద్ధికి అడ్డుపడినవారికి గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడ నరేష్, పాలకవర్గ సభ్యులు, తదితరులున్నారు.

శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్

నవతెలంగాణ-బోధన్

మాట్లాడుతున్న ఏశాల గంగాధర్

రైతులు పండించిన శనగ పంటలు ప్రస్తుతం రైతులు నూర్చిది చేసి అమ్మకాలకు సిద్ధం చేశారని, కావున ప్రభుత్వం తక్షణమే శనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం సాలంపాడ్ గ్రామంలో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల, ప్రజల పట్ల, కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు. కార్మికవర్గాన్ని, రైతులను ఈ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో పోరాలగ ఓడిస్తామని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా మెట్ట పంటల సీజన్ ప్రారంభమై శనగలు, మొక్క జొన్నలు, కంది పంటలు చేతికి వచ్చాయని..

ఆయాసభుకీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నా యని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని, శనగ క్వింటాలుకు రూ.6500 మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికు లకు క్వింటాలుకు రూ.18 హమాలీ ఇవ్వాలని, హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎల్లయ్య బ్యాగరి సాయిలు, బుర్ర లాలయ్య, బురే శంకర్, బూరే గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

శనగ పంటకు మద్దతు ధర

- కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

శనగ పండించిన రైతులంతా కేసీఆర్ ప్రభుత్వం అందించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే అన్నారు. బుధవారం శనగ పంట మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని ఠింగి మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వ్యవసాయ అభివృద్ధి ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటు, పండించిన పంటలకు మద్దతు ధర, పెట్టుబడి కోసం రైతుబంధు, రైతు మరణిస్తే రైతుబీమా ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడా అమలు కాని విధంగా రైతాంగానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పండించిన శనగ పంటను రైతులు దళారులకు అమ్ము మోసపోకుండా మద్దతు ధర కేంద్రాకి తీసుకువచ్చి అమ్ముకొని లాభాలు పొందాలని వారు రైతులకు సూచించారు. ఠింగి సింగిల్ విండో చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రామ్ పటేల్ ఆధ్వర్యంలో శాంక్షన్ లెటర్ మాధవి శాంత్ పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శాంక్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు దిగంబర్ పాటిల్, ఠింగి తహసీల్దార్ క్రాంతికుమార్, మండల వ్యవసాయాధికారి రాజు, ఆయా గ్రామాల ఏఈవోలు, ఠింగి మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

TO WHOMSOEVER IT MAY CONCERN
IN THE COURT OF THE HON'BLE M.A.C.T. COURT OF SPL. SESSIONS JUDGE FOR FAST TRACKING THE CASES RELATING TO ATTORICITIES AT NIZAMABAD.
O.P. No.391/2020

Between:-
Dasari Narender
Petitioner.
And
Salman Khan
Respondent No.1.

To,
Salman Khan s/o Akthar Ali Khan, **(Respondent No.1)** aged: major, occ: owner of Bus bearing No.TS16UA-3491, r/o H.No. 9-30-146/A, Malapally, Nizamabad.

The petitioner has filed an application for grant of compensation on account of injuries sustained by him in a motor vehicle accident. If any-body has any objection may appear before the above said Court on 03/03/2023 at 10.30 a.m., failing which the matter will be decided on the record available.

//BY ORDER OF THE COURT//
Sd/- M.Rajendar Reddy,
Advocate, Nizamabad.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT NIZAMABAD
O.S.No. 363 of 2022

Between:
Alichala Gangaram @ Mangali Gangaram
Plaintiff
And
The Secretary, Gramphanchayath, Bardipur (v) and others
Defendants

To Whom So Ever It May Concern

Take notice that the above named petitioner filed the above suit for declaration to declare him as legal heir of Elichala Bhumaiah @ Mangali Pedda Bhumaiah who died in respect of his immovable properties.

If any person or concern has any objection, claim, of any nature they may attend before the Hon'ble court on 28-02-2023 at 10-30 a.m. and put forth their objections, claims of any nature with documentary support. Failing which the matter will be decided on merits.

A.MRUTHYUNJAYAM
(A.M.SHARMA)
ADVOCATE: NIZAMABAD
(CELL No. 9441482584)

NOTICE
IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT BODHAN
IA. NO 181 of 2021
In
O.S.No. 95/2021

Between-
Sri Boddu Satish
...Plaintiff
AND
Smt. Hussain Bee.
...Defendant

To
Smt.Hussain Bee W/o.Shaik Mastan Vali, aged 53 years, Occ: Household, R/o.H.No.4-43, Pentakhurd village, Bodhan Mandal, Nizamabad District. Ph.09156809986.

Madam,

My client namely Sri Boddu Satish S/o.Sailu, aged 35 years, Occ: Agriculture.R/o.H.No.3-1-432, Thattikot, Bodhan, filed civil suit vide OS.No.95/2021 along with IA No.181/2021 on the file of Hon'ble Principal Junior Civil Judge, Bodhan for recovery of amount of Rs.9,68,800/- including interest. But, the summons / notices are not being served at all on you, as such, the Hon'ble Court was pleased to order for publication for substitute service of summons on you through this paper publication. Hence,

అంతరిక్షం నుంచి చూస్తున్నట్లు
నవతెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రిక
నిజామాబాద్
2
గురువారం 16 ఫిబ్రవరి 2023

తొర్తి బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఏర్పట్ల

పాలెం నుండి తొర్తి మీదుగా ఏర్పట్ల కాకతీయ కెనాల్ వరకు 90 లక్షల వ్యయంతో తొర్తి బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులు బుధవారం ప్రారంభమైనట్లు ఆర్ అండ్ బి ఏఈ వినీత్ తెలిపారు. గత ఏడాది నవంబర్ నెలలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు తొలిగిపోయాయని ఏర్పట్ల, తొర్తి గ్రామప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

వర్క్‌షాప్ బ్రోచర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని గణిత విభాగం ఆధ్వర్యంలో ఈనెల 22 న నిర్వహించే ఒకరోజు వర్క్ షాప్ కు సంబంధించిన బ్రోచర్ ను బుధవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్తా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ గణిత దినోత్సవంలో భాగంగా విభాగాధిపతి డాక్టర్ నంచర్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ వర్క్ షాప్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ రవీందర్, హాజరవుతారని తెలిపారు. కార్యక్రమం లో వక్తలుగా గోవర్ధన్ ఆసోసియేట్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ, రామ్మోహన్ రెడ్డి ప్రిన్సిపల్ గిరిరాజ్ కళాశాల నిజామాబాద్ పాల్గొనున్నారు. ఆవిష్కరణలో తసీ మెంబర్ డాక్టర్ రవిందర్ రెడ్డి, గణిత శాస్త్ర విభాగ ఆధ్యాపకులు చంద్రశేఖర్, శ్వేత, పద్మ తదితరులు ఉన్నారు.

పనులు నాణ్యతతో చేసేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలి

- క్షేత్రస్థాయిలో పనుల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్, అర్డన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిజామాబాద్ నగర ప్రజలకు తరలరోనే మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు షేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు సీతా కిరణ్, కాసనపల్లుల బిగాల గణేష్ గుప్తా, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రాల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమీక్షత జిల్లా కార్యాలయాల సమాదాయానికి (న్యూ కలెక్టరేట్) సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బస్ బేష్‌ను సందర్శించి, పనుల ప్రగతి గురించి అధికారులు, కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుది దశకు చేరుకున్న పనులను వేగవంతంగా చేపడుతూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. వనుల్ జాప్యానికి ఎంతమాత్రం తావులేకుండా ఆయా విభాగాల వారీగా పనులను విభజించుకుని ఏకకాలంలో జరిగేలా చిత్రశుద్ధితో కృషి చేయాలని సూచించారు. అనంతరం బస్ బేష్‌కు చేయవలే నిర్మిస్తున్న దుబ్బ వైకుంఠధామం పనులను, నగర పాలక సంస్థ నూతన భవన సముదాయాన్ని, ఖలీల్ వాడి, ఆమ్దాపీబజార్ సమీకృత వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ యార్డులు, కోటగల్లి, ఖిల్లా, అర్బన్‌ల వైకుంఠ ధామాల పనులను, రహమానగర్ చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. నిధులు అందుబాటులో ఉన్నందున పనులను వేగవంతంగా చేపట్టి నిర్దిశిత గడువులోగా పూర్తయ్యేలా కృషి చేయాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులకు సూచించారు. మరో నెలన్నర రోజుల్లోపు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని అన్నారు. ప్రతి రోజూ పర్యవేక్షణతో కూడిన ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రారంభోత్సవం నాటికి ఏ చిన్న పని పెండింగ్ లో ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అర్డన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు వచ్చే మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ నాటికి పూర్తవుతాయని, రాష్ట్ర బడ్, పురపాలక శాఖామాత్యులు కే.తారకరామారావు తేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పైనపులు పూర్తయిన మీదట నగర ప్రజలకు అధునాతన వనతులతో కూడిన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ, వారికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. వీరి వెంట బల్దియా హెల్త్ ఆఫీసర్ నగేష్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పనుల ప్రగతిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

బొమ్మగాని ధర్మ బిక్షం 101వ జయంతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 101వ జయంతి సందర్భంగా సీపిఐ జిల్లా కార్యాలయంలో సీపిఐ, తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ బొమ్మగాని.ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఝాకయ్య, జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ బొమ్మగాని ధర్మ బిక్షం గీసేవానికే చెట్టు, దున్నేవాడికే భూమి నినాదంతో ఉద్యమాలు నిర్వహించారన్నారు. గీత కార్మికులకు సొసైటీలను ఏర్పాటు చేసిన మహత ఆయనదేనని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడారని, నల్గొండ జిల్లా సూర్యాపేట నియోజకవర్గంలో శానన సభ్యులుగా, నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు వై ఓమయ్య కే రాజన్న, రమారం, రంజిత్, తెలంగాణ గీత పని వారల సంగం నగర ప్రధాన కార్యదర్శి శ్రీగాద.స్వామి గౌడ్, బిక్షపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బయాలజీ వర్క్ షాప్‌కు చేపూర్ ఉపాధ్యాయుడు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ వర్క్ షాప్‌కి మండలంలోని చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు వశాని సురేందర్ ఎంపికయ్యారు. దీనిలో భాగంగా లెర్న్ డిఎన్ఏ-టీవీ డిఎన్ఏ అనే అంశంలో సీసీఎంబి హైదరాబాద్‌లో ఫిబ్రవరి 23, 24 రెండు రోజులు జరుగుతుంది, దీనికి ఒక్కరే ఎంపిక చేయబడ్డారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, నర్సంవ్ ఇందూరు సాయన్న, ఎంపీటీసీ బాలనర్సయ్య , గ్రామ అభివృద్ధి కమిటీ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్టీసీ చైర్మన్‌కు రుణపడి ఉంటాం

నవతెలంగాణ-సిరికొండ

సిరిసిల్ల ఆర్టీసీ డిపో నుంచి సిరికొండ మండలంలోని తాటిపల్లి, జినిగ్మాల, చీమన్ పల్లి, పందిమడుగు, గ్రామాలకు నూతన ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేసిన టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు రుణపడి ఉంటామని ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడిగిన వెంటనే ఒక్క రోజులో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం గొవర్ధన్‌కు చెల్లిందని వారన్నారు. ఎవరేళ్లా వారికి అండగా ఉంటామని తెలిపారు. బాజిరెడ్డి ఆర్టీసీ చైర్మన్ అయిన తర్వాతనే ఆర్టీసీ అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.

క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్

మాట్లాడుతున్న డీఈవో దుర్గాప్రసాద్

నవతెలంగాణ-ఆర్మూర్

క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ వి దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని పెర్రెట్ కాన్వెర్సా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన ఫేర్వెల్ పార్టీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివే విద్యార్థినులు చదువులోపాటు ఆటలు, సంస్కృతిక కార్యక్రమాల్లో ముందుంటున్నారని అన్నారు. ఈ పాఠశాలకు గతంలో హరిత మిత్ర అవార్డు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారిని వనిత, మండల విద్యాధికారి రాజగంగారం, మున్సిపల్ వైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతయ్య ,పాఠశాల ప్రత్యేక అధికారిని గంగామణి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఇఓ

వఙ్జంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి, విద్యార్థినులతో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి స్పందన

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్య అన్నదానం బుధవారం మూడో రోజు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలకు భోజనం అందించడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకులు పండిత్ వనన్, ప్రేమ్ అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుంకరి రంగన్న, నర్మ నవీన్, ఆలూర్ ఉప సర్పంచ్ దమ్మాజ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-ఏర్పట్ల

మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ మాట్లాడుతూ...జ్వరం, జలుబు, దగ్గు ఉన్నవారికి మందులు అందజేశామని, జలుబు, దగ్గు రాకుండా ఉండేందుకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆమె కోరారు. ఇందులో భాగంగా ఎస్ఓ, సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్ పండరీ, ఏఎన్ఎం త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- వామపక్ష ప్రజాసంఘాలు, దళితసంఘాల ఆధ్వర్యంలో నిరసన
- మనుధర్మశాస్త్ర ప్రతులు దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

మనుధర్మ శాస్త్రం ఆములు కాకుండా ప్రజాస్వామ్యబదులంతా కలిసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని వామపక్ష ప్రజాసంఘాలు, దళిత సంఘాల నాయకులు అన్నారు. వామపక్ష ప్రజాసంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మనుధర్మ శాస్త్రాన్ని ఆములు చేయాలని మతోన్మాదులు, బీజేపీ ప్రభుత్వం యాస్తుందన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ ప్రకారం అజగారిని వర్ణాలవారిని అవలి వేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అనంతరం మనుధర్మ శాస్త్రం ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, దళిత, రాజకీయ పార్టీల జేఏసీ అధ్యక్షులు సాపెల్ గంగాధర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కొండగంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు నల్సాల నర్సయ్య బీఎల్‌బీయూ నాయకులు దండివెంకట్, సీపీఐ నాయకులు ఓమయ్య, రాజన్న, తదితరులు పాల్గొన్నారు

నిరసన తెలుపుతున్న వామపక్షప్రజాసంఘాలు, దళితసంఘాల నాయకులు

ప్రభుత్వ దవాఖానాలో క్యాత్ ల్యాబ్ సేవలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో క్యాత్ ల్యాబ్ సేవలు అందించనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఉత్తాత ఉద్యోగ సంఘం నాయకులు వెల్కెన్స్ సెండర్‌పై చర్చించడానికి వెళ్ళినప్పుడు వారితో మాట్లాడుతూ.. త్వరలోనే జిల్లా కేంద్రంలో క్యాత్ ల్యాబ్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, దీంతో ప్రజలతోపాటు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులకు గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. యాంజియోగ్రామ్ స్టంట్ బైపాస్ తదితర సేవలు అందుతాయన్నారు. విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు ఎం. రవీందర్, పి. బోజా గౌడ్, ఆశయ్య తదితరులు మాట్లాడుతూ.. వెల్కెన్స్ సెండర్‌ను పటిష్ట వరచడంతోపాటు అందరికీ అనుకూలంగా ఉండే ప్రదేశానికి మార్చాలని అన్నారు. ప్రస్తుతం నాల్గవఅంతస్తులో నున్నది విశ్రాంత ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. అందరికీ అనుకూలంగా ఉండే నగరంలోని ఈఎస్ఐ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం కోసం గత కలెక్టర్ అనుమతికోసం లేఖ రాశారని. అదే కనుక మంజూరు అయితే అన్ని విధాలుగా యోగ్యంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు కానున్నదని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులతోపాటు తాలూకా బాధ్యులు జగత్ రెడ్డి రంగయ్య రంగప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన ముగ్గురిపై కేసు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో కంఠేశ్వర్ ప్రాంతంలోని పర్మిట్ రూంలో ముగ్గురిపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రావడి కుమార్ బుధవారం తెలిపారు. ఆరంచ్ నగర్ కు చెందిన వ్యక్తి తన ఇద్దరు స్నేహితులతో పర్మిట్ రూంలో మద్యం సేవించి బయటకు వస్తుండగా వళ్ళన గల తినుబండారాలు అమ్మే షాప్ యొక్క బల్బ్ మధుకర్ చెయ్య తగిలి కింద పడిపోయి పగిలిపోయింది. ఆ షాప్‌కు సంబంధించిన వ్యక్తులు మధుకర్, ఆయన స్నేహితులను కొట్టగా మధుకర్ తలకు గాయాలయ్యాయి. చికిత్స చేయించుకున్న అనంతరం బాధితుడు మూడో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ముగ్గురిపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వాగ్దానాలను తుంగలో తొక్కడమే

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం
- కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడిఉంది
- రైతు రుణ మాఫీ ఏది?
- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత రాహిత్యంతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, రైతు రుణ మాఫీ ఏమైందని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండలంలోని నంస్తాన్ సిర్నపల్లి లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండారు లక్ష్మి రోడ్డు ప్రమాదంలో మతువాత పట్టారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యతం కలిగి ఉండటంతో ఇన్సూరెన్స్ కింద మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భూమతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి కాటిపల్లి నగేష్ రెడ్డి, గడుగు గంగాధర్, తాహెర్ బీన్ హందాన్‌లో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాలోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ విజయ ధంకా మోగడం భాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదైనా ప్రజలకు హామీ ఇస్తే దానిని నెరవేర్చే వరకు విశ్రమించదన్నారు. ప్రభుత్వం ఇప్పటికీ రైతు రుణమాఫీ చేయలేదన్నారు. రాష్ట్రంలో 8 గంటలు కూడా విద్యుత్ సరఫరా లేదన్నారు. వంటలు ఎండిపోతున్నాయని రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్త చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఇందల్వాయి మండలా అధ్యక్షుడు గంగారెడ్డి, మానన, గంగామని, జామిల్, లక్ష్మణ్, ఉప సర్పంచ్ బైరయ్య కరుణాకర్, రాజన్న, అంబర్ సింగ్, బాబురావు, వసంతరావు వెంగల్ ,నారాయణ, వీరేందర్, గంగ నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న సుదర్శన్‌రెడ్డి

షాదీముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఖిల్లా రోడ్డులోని కింగ్స్ ప్యాలెస్‌లో షాదీ ముబారక్ చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ..అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండేటే బంగారు తెలంగాణ అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తున్నారని తెలిపారు.

ఆడ బిడ్డల పెండ్లి చేసే బాధ్యతని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలు దేశానికి ఆదర్శం అని తెలిపారు. ఎన్నికలపుడు కనిపించే నాయకున్ని కాదు నేను-అను క్షణం మీ వెంటే ఉంటా అని తెలిపారు. ఎమ్మెల్యే గా ఉన్నంత కాలం నూతన వధూవరులకి తన కానుకగా నూతన వస్త్రాలు అందజేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో తల్లి కడువులో ఉన్న బిడ్డ నుండి మొదలుకొని వద్దుల వరకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు సీతా కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, రెడ్కో మాజీ చైర్మన్ ఏసీఎ అలీం, నవీద్ ఖాన్, ఇమ్రాన్ షేఖాజ్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

షాదీముబారక్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బిగాల

విద్యార్థులకు స్నాక్స్ అందజేత

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన10వ తరగతి ప్రత్యేక తరగతులకు హాజరు అయిన విద్యార్థులకు ఆల్పాహారంగా చేయించిన వల్లిలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతాదేవి, ఉపాధ్యాయులు యూనుఫ్ ఖాన్, అన్నపూర్ణ, మోహిలాల్, రాచర్ల గంగాధర్, జమున తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-కంఠేశ్వర్

వేల్పూర్ గ్రామంలో గంగపుత్ర ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను రోడ్లు భవనాల శాఖ శానన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గంగపుత్రుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, చేపల పెంపకం కోసం ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేది వినోద్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉమ్మార్ సుభాష్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు రవ్వ లక్ష్మినర్సయ్య, బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బద్దు రాజేశ్వర్, మహిళా ఉపాధ్యక్షురాలు రాజులక్ష్మి, గంగపుత్ర నాయకులు చంద్రయ్య శంకర్, వాసు, గంగాధర్, పోశెట్టి, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

మహాశివరాత్రి కి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ ఆర్ఎం ఉషాచేవి బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. జిల్లాలోని డిపోల నుండి ప్రత్యేక బస్సులను రూపు వరీగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్మూర్ నుండి వేములవాడ, సిద్దుంగుట్ట వరకు, నిజామాబాద్ నుండి వేములవాడ, సిరికొండ మీదుగా తొంచ వరకు స్పెషల్ బస్సులను నడుపనున్నట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి నుండి వేములవాడ, మద్దికుంట, కొమవెల్లి వరకు, బాన్సువాడ నుండి పోచంళ్లూర్ వరకు స్పెషల్ బస్సులను నడుపనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం డిపో మేనేజర్ లను ఆర్మూర్ 9959226019, బోధన్ 9959226001, నిజామాబాదు-1 9959226016, నిజామాబాదు-2 9959226017, కామారెడ్డి 9959226018, బాన్సువాడ 9959226020 సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను జూనియర్ కళాశాల ప్రాక్టికల్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్ విద్యాధికారి రమణారావ్ తెలిపారు. మొదటి రోజు 41 పరీక్ష కేంద్రాల్లో ఉదయం మొత్తం 3,632 మంది విద్యార్థులకు గాను 3,378 మంది విద్యార్థులు హాజరు కాగా 254 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. మధ్యాహ్నం 2,955 మంది విద్యార్థులకు గాను 2,767 మంది విద్యార్థులు హాజరుకాగా 178 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలిపారు. జనరల్ విద్యార్థులకు 35 పరీక్ష కేంద్రాలలో వోకేషనల్ కు గాను ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ల పకడ్బంది ఏర్పాట్లు చేశారని, మొత్తం తొమ్మిది పరీక్ష కేంద్రాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, చిన్నయ్య, కనకమహాలక్ష్మి, హైపవర్ కమిటీ సభ్యురాలు రజియుద్దీన్‌లు 14 పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బందం 12 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి నిజామాబాద్ విద్యాధికారి ఎస్ఎస్‌కే, నిర్మల హృదయ, విక్టర్, కాకతీయ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి వివరించారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడే నిధులు మంజూరు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

17 లక్షల 52వేల రూపాయలతో గ్రామంలో అభివృద్ధి చేపట్టామని, అంతకుముందు సైతం లక్షలాది రూపాయలు అందజేసి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్, జిల్లా పరిషత్ అధ్యక్ష ప్రజాపతి సంఘం సభ్యులు, ధర్మబ్లి జడ్పిటిసి జాజిరెడ్డి జగన్మోహన్ అన్నారు. మండలంలోని నర్సింగపూర్ (కొత్తపేట) గ్రామంలో ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ తో కలిసి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింగపూర్ (కొత్తపేట) గ్రామం నుండి గుట్ట పైన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డును ప్రారంభించారు. 3 లక్షల రూపాయలతో నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయం వద్ద కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. 4 లక్షల 52 వేల రూపాయలతో నిర్మించిన విలేజ్ పార్క్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, మండల ప్రధాన కార్యదర్శి వరకిష్టన్ , కమలమ్మన్ సర్పంచ్ గొవు నర్సన్న, చాకలి సాయన్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల తిరుమల్, యువజన విభాగం శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రుల జాతీయోద్యమ పత్రిక
నవతెలంగాణ
సమగ్ర తెలంగాణ దినపత్రిక
కామారెడ్డి
3
గురువారం 16 ఫిబ్రవరి 2023

సస్యరక్షణ చర్యలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పెద్దపద్మి గ్రామంలో రబీలో పండించే వలు పంటలను ఏడీఏ నూతన్‌కుమార్, ఆర్‌ఏఎస్ కోఆర్డినేటర్ గుగులనాయక్‌తో కలిసి పరిశీలించారని, అదేవిధంగా రైతులకు అవగాహన కల్పించారని ఏఈవో విశాల్‌గౌడ్ తెలిపారు. బుధవారం రైతుల పంట పొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో రాజ్మా పంట, వరి పంట, జొన్న పంటలపై తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ, ఆర్‌ఏఎస్ కోఆర్డినేటర్, ఏఈవో విశాల్‌గౌడ్, రైతులు వెంకటి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మండల వీఆర్ఏల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భిక్కనూర్

మండల వీఆర్ఏల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఆర్ఏ మండల అధ్యక్షునిగా కాదాపూర్ గ్రామానికి చెందిన గోనుగోపుల స్వామి, కార్యదర్శిగా పిట్ల శంకర్, ఉపాధ్యక్షులుగా త్యాగాల సిద్ద రాములు, కోశాధికారిగా ఆమర్ భూమేష్, సంయుక్త కార్యదర్శిగా బోయిని స్వామి, సలహాదారులుగా బాలయ్య భూపాల్, కార్యవర్గ సభ్యులుగా దానరి నారాయణ, నర్సింలు, క్రాపణ్ణు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏల నూతన మండలాధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ.. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రానికి చెందిన ఒడ్డెర అక్షర (17) అనే యువతి కనిపించడం లేదని ఆమె కుటుంబ సభ్యులు బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రాములు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

వీఓ సహకారంతో గ్రామాల అభివృద్ధి

● ఎంపీపీ గాలిరెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర ప్రభుత్వ వీఓ గంప గోవర్ధన్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎంపీపీ గాలిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని జున్నపల్లి గ్రామంలో 15 లక్షల ఎస్ఆర్‌టీఈఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గుడిసె రాములుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతరెడ్డి, భిక్కనూర్ మాజీ సర్పంచ్ నాగభూషణంగౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-భిక్కనూర్

యువత చెడు అలవాట్లకు లోనుకావద్దని ఎక్సైజ్ సీఐ పోతిరెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల డ్రగ్స్‌కు అలవాటు పడవద్దని, డ్రగ్స్ తీసుకోవడం వల్ల యువత మానసికంగా, శారీరకంగా బానిసగా మారుతారని, డ్రగ్స్ తీసుకుంటే 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని వివరించారు. డ్రగ్స్ మత్తు పదార్థాల విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆనంద్‌గౌడ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

● ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని టికరం తండాలో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్‌తో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తండాలో ఉన్న ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాల పైబడిన వాళ్లు ఖచ్చితంగా కంటి శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న ప్రజల్లో దూర దృష్టి లోపాలు దూరం చేసేందుకు ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పరీక్షలు చేసుకున్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, గ్రామపెద్దలు సతల్ నాయక్, గణేష్ లాల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నవాబుపేట

మండలంలోని పద్మాజివాడి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బెస్త మమతకు కల్యాణలక్ష్మీ చెక్కును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తీగల నాగారెడ్డి, నాయకులు మా మిండ్ల శివరాజు, తీగల ఎల్లారెడ్డి, సామల సాయిలు, సుబ్బారావు, సుధాకర్, నర్సపురం రాజయ్య కాటిపల్లి పెద్ద గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని తెప్పల్ సంగారెడ్డి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ కుమార్ బుధవారం క్షేత్రస్థాయిలో వరి పంటలను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో వివిధతెగుళ్ల బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు లక్షణాలను గుర్తించారు. వీటికి నివారణ చర్యలుగా మొదటగా వరి పొలం గట్లపై ఉన్న గడ్డిని పూర్తిగా శుభ్రంగా కోసివేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా వీటి నివారణ కోసం ప్లాంటమైసిన్ 50 గ్రాములు ఒక ఎకరాకు, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు లేదా ఏసో ప్రోపనిన్ 300-350 మిల్లీలీటర్లు ఒక ఎకరకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు వివరించారు. అదేవిధంగా 0-0-50 (తెల్ల పొటాష్) కలిపి పిచికారీ చేయడం వల్ల పంటకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అగ్గి తెగులు సోకిన వరిపొలానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా యూరియా వాడకూడదని ఆయన అన్నారు. ఆయన వెంట రైతులు పాపయ్య రేవూరి వందరి, ఆకుల బాలరాజు, వడ్ల భానుతేజ తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి సర్పంచ్ పాముల సాయిలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి శుద్ద సుశీలకు మంజూరైన చెక్కును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్, పాలకవర్గ సభ్యులు, కారోబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని సావర్‌గావ్ గ్రామంలో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ కిషన్ పోవార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉత్సవాలకు పరిశీలన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతియేటా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామని, ఈ ఏడాది మనంగా నిర్వహించేందుకు పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు నన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా జేపీఎస్‌గా జవీలే మమత బాధ్యతలు తీసుకుందని వివరించారు. ఉపాధిహామీలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేసేందుకు రోడ్డను శుభ్రం చేశామని, త్వరలో వనులు ప్రారంభిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, జేపీఎస్, గ్రామస్థులు, తాండావానులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

● గాంధారి పాల్గొన్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-బిచ్‌కుంద ఛాందా

గాంధారి : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పిట్లంలో..

గాంధారి : మండల కేంద్రంలోని సేవాలాల్ జగదాంబ ఆలయంలో బుధవారం నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జాజల సురేందర్ మాట్లాడుతూ.. ప్రజలు సేవాభావంతో భక్తి భావంతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా తీసుకొని గిరిజనులు చూపించిన మార్గంలో నడవాలని ఆయన అన్నారు. టీపీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. గిరిజనులు ఐక్యంగా ఉండి సేవాలాల్ ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో నడవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధ బలరాం, జడ్పీటీసీ శంకర్ నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యులు తానాజీరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సత్యరావు, సొసైటీ చైర్మన్ సాయికుమార్, సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డిరాజులు, వివిధ గ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏకలవ్య గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేశారు. బ్యాగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎస్‌బీ హాస్టల్లో బుధవారం సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి సొసైటీ వైస్ చైర్మన్ యం.ప్రశాంత్‌గౌడ్ హాజరు అయ్యారు. కార్యక్రమంలో ఎస్టీ హాస్టల్ వార్డెన్ కనిరం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్, లంబడి ఐక్య వేదిక కామారెడ్డి జిల్లా యూత్ ఇన్చార్జి అనిల్ నాయక్, రవి నాయక్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని మంజీజపేట తండా, కన్నాపూర్ తండా, జగదాంబ తండా, రాంపల్లి తండా, నల్లమడుగు పెద్ద తండా, అయ్యపల్లి తండా, సూరాయపల్లి తండా, ఒంబరి పల్లి తండా, ఎల్లమ్మ గడ్డ తండాతో పాటు వలు చోట్ల సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

మోతాలి తాండలో ఘనంగా సేవాలాల్ జయంతి

రెంజల్ : మండలంలోని మోతాలి తాండ, పీరన్నగుట్ట తండా, దండిగుట్ట తాండ, కిసాన్ తండాలలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో బ్యాగ్‌బండార్ నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

పిట్లంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు..

పిట్లం : మండలంలోని గడ్డి గుండు తాండ బంజారా సేవా సమితితో పాటు బాలుర ఉన్నత పాఠశాల, ధర్మారం తాండావాసులు బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గడ్డి గుండు (గణేష్) తండా శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో తండా నుంచి పిట్లం చౌరస్తా మీదుగా రామ మందిర్ వరకు రథయాత్ర, శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ధర్మారం తండావాసులు సేవాలాల్ ఆలయాన్ని ముస్తాబు చేసి ఆయన జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయన జయంతి వేడుకలలో భాగంగా విద్యాశాఖ సెలవు దినంగా ప్రకటించారు. కార్యక్రమంలో రవీందర్ నాయక్, గోవింద్ నాయక్, కిషన్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు గణేష్‌రావు, నాయకులు శివాజీరావు, ఆశోక్‌రావు, వెంకటేశ్వరరావు, వెంకటి, కృష్ణయ్య, తాండావాసులు పాల్గొన్నారు.

వర్ని : మండలంలోని సేవాలాల్ తండాలో సంత సేవాలాల్ జయంతి వేడుకలకు శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ మానీయులని, గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవికి పూజలు చేసుకుంటే పాడి పంటలు ఆరోగ్యం భాగుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్గిన తర్వాత గిరిజనులకు మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు గిరిజన నాయకులు గంగారం, సరిచంద్, అంతాపూర్ సర్పంచ్ వర్ష జగ్రామ్, వలు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను బంజారా సేవ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు సంత్ సేవాలాల్ మహారాజ్ ఫ్లెక్సీలో గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ వేసిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో ఎడపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ రాములు నాయక్, రామచందర్, సరిదాస్, జున్ను నాయక్, భీమ్లానాయక్, ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాంపేట్ : మండలంలోని ఆరేపల్లి తాండ గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరేపల్లి తండాలోని సేవాలాల్ గుడిని బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పోడు క్లెయిమ్‌లను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మాట్లాడుతున్న కలెక్టర్

పోడు భూములకు సంబంధించి దాఖలైన క్లెయిమ్ లను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీక్షత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో బుధవారం రెవెన్యూ, ఫారెస్ట్, మండల పరిషత్ తదితర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో గుర్తించిన వలు సమస్యలను అధికారులు ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి అనుసరించాల్సిన వద్దతులు గురించి కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. పోడు భూములకు పట్టా పాస్ బుక్కులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించినందున, నిర్ధిత గడువు లోపు దాఖలైన క్లెయిమ్ లు అన్నింటినీ సమగ్ర పరిశీలన జరిపి పట్టా రహితులైన వారిని గుర్తించాలని సూచించారు. ఎలాంటి వివాదాలు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పోడు భూములో సాగు చేసుకుంటున్న అర్హులైన వారి క్లెయిమ్ లను శనివారం లోపు జిల్లా కమిటీకి అందించాలని సుస్పష్టమైన గడువు విధించారు. అర్హులైన వారి నుండి నిర్ధేశిత ఆధారాలను వంచాయతీ కార్యదర్శుల ద్వారా సేకరించాలని ఎంపీడీలు ఆదేశించారు. ఈ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదన పు కలెక్టర్ చిత్రామిశ్ర, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగారావు, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రవి, రాజేశ్వర్ ఎంపికిఓలు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు అల్పాహారం పంపిణీ ప్రారంభం

బోధన్ : అల్పాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బిచ్‌కుంద ఛాందా

బోధన్ : పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఉదయం, సాయంత్రం పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు పలుచోట్ల ఆకలితో సీరియస్‌గా చదువుపై దృష్టిపెట్ట లేకపోతున్నారు. దాంతో ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం అల్పాహారం అందించాలని సంకల్పించింది. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాకాసిపేట (జేన్)లో ఇంచార్జి హెచ్‌ఎం రాజేశ్వర శర్మ విద్యార్థులకు బెల్లం, అరటిపండ్లు, వేరుశనగ అల్పాహారం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర్, నగేష్‌బాబు, సుధాకర్‌రెడ్డి, జైరాన్, రాచప్ప పాల్గొన్నారు.

వర్ని(మాస్రా) : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు 15 మంది విద్యార్థులకు ఉడికించిన శనగలు, అరటి పండ్లను అల్పాహారాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నస్రీన్‌బేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

రెంజల్ : మండలంలోని ఆవర పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మమ్మాయి నాగరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ బాలరాములు విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 15 నుంచి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సువ్వ ప్రవీణ్‌కుమార్, అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బిచ్‌కుంద ఛాందా

రామారెడ్డి : రక్తదానం చేస్తున్న పలువురు

బిక్కనూర్ : మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధీమ్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన షబ్బీర్ అలీ జన్మదిని పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, వచ్చే ఎన్నికల్లో గెలిచి మరిన్ని అభివృద్ధి పనులు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఎర్ర రాజిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు సాయిని, నిద్రాగౌడ్, అంజనేయులు, రవి, శ్రీనివాస్, కిరణ్, జాన్సన్, సుధాకర్, రవి, సిద్ద రాములు, అన్ని గ్రామల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రామారెడ్డి : మాజీమంత్రి షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బుధవారం పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గీద్దె మహేందర్‌రెడ్డి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

రాజంపేట్ : మాజీ మంత్రి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీఏసీ కన్వీనర్ శ్రీ మహమ్మద్ షబ్బీర్ 67వ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాజంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు అలాగే సబ్ సెంటర్‌లో గర్భిణులకు పౌష్టిక పదార్థాలు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు మండలాధ్యక్షుడు యాదవరెడ్డి చేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరేపల్లి సర్పంచ్ కొమ్ము యాదిగిరి, సీనియర్ నాయకులు కె.కాలికిషన్, వడ్డుల అధ్యక్షులు రంగ గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షులు బెస్త చంద్రం, యాత్ మండలాధ్యక్షులు కృష్ణారావు, సొసైటీ డైరెక్టరు మీర్ వజ్హత్ అలీ, శివకుమార్, సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఇమ్రాన్ అలీ, తలమడ్ల అధ్యక్షులు క్రాపణ్ణిరెడ్డి, వేణు, రాజంపేట టౌన్ యూత్ అధ్యక్షులు మీర్ షాదుల్, మైనార్టీ నాయకులు అఫ్సర్ ఆలీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్యార బాలరాజ్, భీమయ్య, భాగయ్య, సురేష్, సైదయ్య పోచయ్య, ఎస్ఎసీయూబి మండల అధ్యక్షులు షేక్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ 67వ జన్మదినం పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన మెగా రక్తదాన శిబిరంలో దోమకొండకు చెందిన 25 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షులు అనంతరెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కాకుండా తెలంగాణలోని పేదల పెన్నిధిగా కాంగ్రెస్ నాయకునిగా పేదలు బీసీలు బడుగులకు మైనార్టీలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రక్తదానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా ఉన్నారు.

రాజంపేట్‌లో పండ్ల పంపిణీ

బోధన్ ఎమ్మెల్యే షకీల్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

● బీఆర్ఎస్ మండల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గంలో ప్రభుత్వం, ఎమ్మెల్యే షకీల్ ఆధ్వర్యంలో అరుగుతున్న అభివృద్ధి వనులను ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ పార్టీలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేరాడి శ్రీరామ్, ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పోల మల్లారెడ్డి అన్నారు. తమ ఉనికి కోసం మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి, మల్లాధ్రిరెడ్డి, ఎమ్మెల్యేపై విషం కక్కుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే షకీల్ గత తొమ్మిది సంవత్సరాలుగా నియోజకవర్గంలో అభివృద్ధికి చిరునామాగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నారని అన్నారు. దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్, బీజేపీ నాయకులు విష ప్రచారానికి పూనుకుంటున్నారని అన్నారు. తమ ఉనికి కోసం నియోజకవర్గంలో తిరుగుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. సొంనీరు, తాగునీరు అందిస్తున్నది తమ ప్రభుత్వమేనని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ఏ సెల్ మండలాధ్యక్షులు కర్రోళ్ల గంగాధర్, మంగళ్‌పాడ్ సర్పంచ్ బద్దు హన్మండ్లు, నాయకులు, హుమాద్, ఆజుద్దీన్, గంగాధర్, అనీఫ్, మహమ్మద్, బాబర్ తదితరులున్నారు.

కల్యాపూర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కల్యాపూర్ గ్రామంలో సర్పంచ్ కాశం నిరంజనీ సాయిలు సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఎస్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన బయ లక్షల రూపాయల వ్యయంతో ఈ పనులను ప్రారంభించామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గొంది రమేష్, లక్ష్మణ్, బాలు, పిల్లల ప్రవీణ్, శంకర్, శ్రీనివాస్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి ప్రచురణ
నవతెలంగాణ
సమగ్ర తెలంగాణ దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి 4
గురువారం 16 ఫిబ్రవరి 2023

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రానికి చెందిన మావాయి లింబాద్రి కుటుంబాన్ని ఆరింక్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. లింబాద్రి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం బెహరాన్ వెళ్ళగా అనారోగ్యంతో అక్కడ మతి చెందాడు. ఉపాధి కోసం వెళ్ళి గల్ఫ్ దేశంలోనే మతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. గల్ఫ్ లో మతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సునీల్ యువసేన నాయకులు ఉన్నారు.

జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-దేవరపల్లి

దేవ్ పల్లి మండలంలోని ధర్మారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో చదువుతున్న సుగుది జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సంగీత బుధవారం తెలిపారు. ఆర్యూర్ విజయ్ హై స్కూల్ లో 41వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక అయినట్లు స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నీరజా రెడ్డి తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు మంచిర్యాల జిల్లాలో జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిషన్ హౌస్ టీచర్ నుసుగు పీతలి జోష్న, ఉపాధ్యాయ బందం ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

పల్లెల్లో ఉన్నత వైద్యాన్ని అందిచడమే లక్ష్యం

- అభివృద్ధి కార్యక్రమాల్లో

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-మెండోర

ప్రతీ పల్లెదూరులో ఎంబీబీఎస్ డాక్టర్‌లతో ఉన్నత వైద్యాన్ని అందించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య లక్ష్యమని మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని సోన్‌పేట్, నెహ్రూనగర్ కాలనీ, దూదిగాం, సావెల్, వెల్లటూర్, నడిమితండా గ్రామాల్లో రోడ్లు భవన నిర్మాణ శాఖనసహ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. గ్రామాల్లో హెల్త్ సెంటర్ భవనం, అంగన్వాడి భవనం, హనుమాన్ ఆలయ నిర్మాణం , కమ్యూనిటీ హాలు నిర్మాణానికి పూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామ వీధుల్లో కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి బొకేలు అందించి శాలువాలతో ఘన్నంగా సన్మానించి ఉపాహారాలతో భ్యాండు మేళాలతో మనంగా ఆహ్వానం పలికారు. అనంతరం మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... మండల పరిధిలో సబ్ హెల్త్ సెంటర్లు, వివిధ అభివృద్ధి పనులకు కోటీ యాభై లక్షల నిధులు మంజూరు చేసుకుని సోన్ పేట్ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కు 20 లక్షలు , హనుమాన్ మందిర నిర్మాణానికి 14 లక్షలు , నెహ్రూనగర్ కాలనీలో అంగన్వాడి భవనానికి 12 లక్షలు , హెల్త్ సబ్ సెంటర్ కు 20 లక్షలు , దూదిగం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కు 20 లక్షలు , రెడ్డిక సంఘ భవనానికి 10 లక్షలు , సావెల్ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కు 20 లక్షలు , వెల్లటూర్ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కు 20 లక్షలు , నడిమి తండా లో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి కేసీఆర్ దయవల్ల నిధులు మంజూరు చేసుకున్నామని అన్నారు. సావెల్ గ్రామంలో అదనంగా 20 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసుకున్నామని తెలిపారు. అభివృద్ధి పేరట హామీలు ఇచ్చి మోసం చేసేవారిని నమ్మకండా నిజాయితీగా ప్రజల పక్షాన నిలిచి న్యాయం చేసే నాయకులను ప్రజలు కడువులో పెట్టుకుని దీవించాలని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే వారిని నమ్మవద్దని తెలిపారు. అనంతరం కుటుంబ పెద్దను కోల్పోయిన సావెల్ గ్రామానికి చెందిన పావనగారి లక్ష్మికి ఐదు లక్షల రూపాయల రైతు బీమా ప్రొసీడింగ్‌ను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ రెడ్డి , ఎంపిడిఓ శ్రీనివాస్ , వైద్య అధికారిణి , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ నాగుపేట్.శేఖర్ రెడ్డి , సావెల్ సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజరెడ్డి, సావెల్ సర్పంచ్ నేల లావణ్య లింగన్న, ఉప సర్పంచ్ నేల పోశెట్టి, ఎంపీటీసీ పుప్పాల రాజు, మాజీ సర్పంచ్ గుండేటి వెంకటేష్, సావెల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలోని కొస్ని శివారు పంట పొలాల్లో విషయం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై రాజారెడ్డి బుధవారం తెలిపారు. మూర్ల వ్యాపారి వద్ద పంట పొలాల్లో బోర్లపూర్కుల పడి మృతుడు మృతి చెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. మృత దేహాన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించిన ఎడయితే నవీపేట్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని ఎస్సై కోరారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరీక్షల్లో ఒకరు డిబార్

నవతెలంగాణ-దేవరపల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బుధవారం మధ్యాహ్నం జరిగిన యూజీ 1వ సెమిస్టరు (రెగ్యులర్) పరీక్ష లో 10,426మంది విద్యార్థులకు గాను 9608మంది హాజరయ్యారని, 818 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిణి ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ తెలిపారు. మధ్యాహ్నం జరిగిన మొదటి సెమిస్టరు ఇంగ్లీష్ పబ్లిక్ పరీక్షలో బానువాడ ఎస్ ఎస్ ఎల్ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒకరు డిబార్ అయ్యారని అరుణ పేర్కొన్నారు.

గంజాయి కేసులో నాలుగేండ్లు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 234/2018 జేసి లో 1.3 కేజీల గంజాయితో వట్టుబడిన కేసులో షేక్ రిజ్వాన్ అనే ముద్దాయికి నాలుగ సంవత్సరాల జైలు శిక్షతో పాటు 30 వేల జరిమానావిధిస్తూ నిజామాబాద్ మొదటి అదనపు సెషన్స్ జడ్జి శ్రీనివాస రావు తీర్పు ఇచ్చారని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.మల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేల జరిమానా కట్టని యెడల ఆదనంగా ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కేసు నమోదు చేసిన అధికారులను, కోర్టు సిబ్బందిని అభినందించారు.

మహిళా సంఘాలకు ఎస్‌బీఐ సన్మానం

మహిళా సంఘాల ప్రతినిధులను సన్మానిస్తున్న బ్యాంక్ మేనేజర్

నవతెలంగాణ-కామారెడ్డి

మండలంలోని చౌట పల్లి ఎస్బిఐ బ్రాంచి పరిధిలో ఉన్న మహిళా సంఘాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మహిళా సంఘాల ప్రతినిధులకు బ్యాంకు మేనేజర్ మేకల రవి బుధవారం ప్రత్యేకంగా సన్మానించారు. బ్యాంక్ బ్రాంచి పరిధిలోని ఇనాయత్ నగర్, ఆమీర్ నగర్, చౌట పల్లి గ్రామాలలో బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని 100శాతం చెల్లించడంతోపాటు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్న మహిళా సంఘ ప్రతినిధులను ప్రత్యేకంగా గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం బ్యాంక్ మేనేజర్ నిర్వహించారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన డ్వాక్రా మహిళలు ప్రస్తుతం లక్షలాదిగా రుణాలు తీసుకోవడమే కాకుండా 100శాతం రికవరీ చేస్తూ ఆదాయ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, మహిళా సంఘాల ద్వారా బ్యాంకు ఆదాయం కూడా పెరుగుతోందని ఈ క్రమంలో మహిళలను సన్మానించకోవడం ఆనందగా ఉందని బ్యాంకు మేనేజర్ రవి పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సర్పంచ్ పిట్ల రాజు మరియు ఉపసర్పంచ్ వెంకటేష్, క్లర్కు రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా దరఖాస్తులు వెంటనే ప్రభుత్వానికి పంపాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రైతు బీమా దరఖాస్తులను ఎస్సి పెండింగ్‌లో ఉన్న వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని జిడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం జడ్పి వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్ అధ్యక్షతన ఎక్స్ ఆఫీసియో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకి తీసుకెళ్లి అందరికీ అందేవిధంగా కృషిచేయాలని, రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖాధికారికి ఆదేశించారు. పల్లె ప్రగతిలో చేపట్టిన పనులు త్వరగా పూర్తిచేయాలని, పరిశుభ్రతను పాటించాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత గ్రామ పంచాయతీలు తీసుకోవాలని డీపీవో కు ఆదేశించారు. ఇసుక క్వారీలని ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, ఆక్రమ రవాణా జరుగకుండా చూసుకోవాలని మైన్స్ శాఖా అధికారికి ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో వీఉజ, గోవింద్, డిఆర్ఓ పిడి చందర్ నాయక్, డీపీఓ, జయసుధ, మైన్స్ ఏడి సత్యనారాయణ, జెడ్పిటిసి సభ్యులు రుద్రూర్ నారోజ గంగారాం, మోర్తాడ్ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

- పోడు భూములకు పట్టాలు
- ఐదువందలకే సిలెండర్
- హత్ సే హత్‌తోడో కార్యక్రమంలో

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పోడు భూములకు పట్టాలు, ఐదువందలకే సిలెండర్ అందిస్తామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. దేశంలోని పేదలకు అన్నివిధాల అండుకున్న పార్టీ ఏదైనా ఉన్నదంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీయే నని కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మద్దుల్ తండా, సొన్నాజీపేట్ గ్రామాల్లో హత్‌సేహత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో రాక్షస పాలనా కొనసాగుతుందని అన్నారు. పేదలు ఐతికే వరస్తితి కానారవడం లేదన్నారు. ఏది కొందామనుకున్న ధరలు మండిపోతున్నాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన యే ఒక్క హామీని ఆయా ప్రభుత్వాలు నెరవేర్చలేక పోయాయని విమర్శించారు. నుబ్బిక్తంగా పాలన అందించేందుకే రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్రలో ప్రజల స్థితి గతులను తెలుసుకున్నారన్నారు. సంపీభావంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహనా కల్పించి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేయడంతో పాటు వంటగ్యాస్ 5 వందలకే అందిస్తామని, పోడు భూములు సమన్య తీర్చి నేరుగా లబ్ధిదారుల చేతికి పట్టాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, బాల్ నర్సయ్య, మహేందర్, మండల అధ్యక్షుడు ఆర్యూర్ దిన్న బాలరాజ్, చెలిమెల నర్సయ్య, మంగిళ్ళ రవి, జాన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై ప్రజాప్రతినిధుల గరం గరం..

- ఎంపీపీ అదనంగా డబ్బులు అదగడంపై సర్పంచ్ ఆగ్రహం
- సూసైడ్ స్పాట్ వద్ద రక్షణకై తీర్మానం
- చెత్త కాలువను శుభ్రం చేయాలి
- అధికారుల అదుగుజాడల్లోనే అక్రమ మొరం తరలింపు
- అర్ధాంతరంగా వెళ్లిపోయిన సర్పంచులు
- నామమాత్రంగా సమీక్ష

నవతెలంగాణ- నవీపేట్

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంగిని శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సర్వసాధ్య సమావేశం అధికారుల నిలదీత మధ్య ఆగమాగం అయింది. మండలం లోని పాఠశాలలకు మరుగు దొడ్డు, వంట గదులు, మరియు ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు మంజూర య్యాయని ఎంఈఓ గణేష్ రావు తెలువగా ఎంపీపీ సంఘం శ్రీనివాస్ నిర్మాణ వసుల వివరాలు స్థానిక ఎంపీటీసీలకు ఎందుకు తెలియ జేయడం లేదని ప్రశ్నించారు. మండల పరిషత్ ఆవరేబర్ నిర్వహణకై 98వేలు కట్టాలని సూచించడంతో 60వేల చెల్లించిన తిరిగి 90 వేలు కడితే గాని జిపిలో ఎలాంటి బిల్లులు చేయవద్దని కార్యదర్శికి ఎంపీటీ రామకృష్ణ ఆదేశించడం వట్ట సర్పంచ్ సరిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాసర గోదావరి సూసైడ్ స్పాట్ గా మారిందని వెంటనే ప్రభుత్వపరంగా రక్షణ చర్యలు చేపట్టాలని సర్పంచ్ లహరి వినతి పత్రం అందించగా తీర్మాణం చేశారు. మండల కేంద్రంలోని డి-50 కాలువ చెత్త కాలువ లాగా మారి దోమల నిలయంగా మారిందని చివరి ఆయకట్టుకు సైతం సాగునీరు అందడం లేదని వెంటనే ఇరిగేషన్ లేదా గ్రామ పంచాయతీ ద్వారా శుభ్రత చర్యలు పాటించాలని ఎంపీటీసీ మీనా సభ దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో ప్రాణహిత చెవ్వెళ్ల మొరం తోపాటు అక్రమర్కుడ అధికారులు అడుగుజాడల్లో నామమాత్రంగా కొన్ని వే బిల్లులు తీసుకొని ఆక్రమంగా మొరం రవాణా జరుగుతుందని ఎంపీపీ సంగిని శ్రీనివాస్ డివ్యూటీ తహసీల్దార్ సవ్వెసింగ్ ను ప్రశ్నించగా సమాధానం ఇవ్వలేకపోయారు. అలాగే యంచ విఠలేశ్వర ఆలయానికి కోటి రూపాయల నిధులు మంజూరైన పనులు ఎందుకు ప్రారంభించడం లేదో యంచ సర్పంచ్ లహరి పీతర్ ఏతు ని ప్రశ్నించగా వెంటనే ప్రారంభిస్తామని సమాధాన మిచ్చారు. నాగేపూర్ గ్రామ పంచాయతీలో చేసిన పనులకు గత మూడేళ్లుగా నిధులు ఎందుకు మంజూరు కావడం లేదని తాము వర్కుడ్ సైతం కొత్తగా రెజిస్టరులేని పరిస్థితిలో ఉన్నామని సర్పంచ్ సురుమ ఆవేదన వ్యక్తం చేసింది. సర్వసాధ్య సమావేశంలో ప్రశ్నించిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని కొందరు సర్పంచులు, ఎంపిటిసిలు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని శాఖలపై చర్చించకుండానే ప్రజా ప్రతినిధులు అర్ధాంతరంగా వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఎంపీవో సాజిద్ ఆలీ, వైస్ ఎంపీపీ ఇందూర్ హరీష్, జెడ్పిటిసి సవిత, అధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ లహరి

వడ్డేర వృత్తిదారుల నూతన కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న జడగొట్టి సాయిలు

నవతెలంగాణ-ముప్కాల్

వడ్డెర వృత్తిదారుల నూతన కమిటీ ఎన్నుకున్నారు. వడ్డెర వృత్తిదారుల జిల్లా సమావేశం బాల్కొండ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జడగొట్టి సాయిలు మాట్లాడుతూ.. వడ్డెర వృత్తిదారులు నేటికీ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం జాతి అభివృద్ధికి కేవలం రూ.3 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. రాష్ట్రంలో సుమారుగా 4 వేల సొసైటీలు ఉన్న ఇవ్వడికి కూడా ఒక్క పైసా కూడా భర్తు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వడ్డెర వృత్తిదారులకు రుణాలు వెంటనే అందివ్వాలని, వడ్డెరలకు కేటాంయించిన బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఆనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షులు గుంజే పొచన్న, అధ్యక్షులుగా కొమ్ముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుంజే గంగానర్సయ్య, ఉపాధ్యక్షులుగా బొడ్డ సత్య, సహాయ కార్యదర్శులుగా రేపని గంగాధర్, కోశాధారిగా మాగని దేవేందర్, మరో 11 మందితో కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ద్యారంగుల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జడగొట్టిచిన్న ఒడ్డెన్న, బొంత లక్ష్మన్, జిల్లా కమిటి సభ్యులు గుంజే పొచన్న, కంది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విక్టోరి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా చేతుల మీదుగా వేణు మాల్ దగ్గర విక్టోరి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంటును బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరడ్, కార్పొరేటర్ ఆకుల హేమలత శ్రీనివాస్ నిర్వాహకులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పప్పుకాదు.. ఉప్పు కాదు..

నవతెలంగాణ-నవీపేట్

ప్రతిపక్ష నాయకులు రాజకీయంగా విమర్శిస్తే వ్యక్తిగతంగా పవపంటే పవ్వు కాదని.. ఉప్పంటే ఉప్పు కాదని.. కానీ కారం పెట్టే సమయం వచ్చిందని బీజేపీ బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డే మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని జన్నేపల్లిలో కార్నర్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ బీజేపీపై ఎన్నో అబాండాలు వేస్తూ ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని, వాస్తవానికి అయితే దళిత, గిరిజన, ఆదివాసీ, వీసీ మరియు మైనార్టీల సంక్షేమం బీజేపి వల్లే జరిగిందని అన్నారు. కేసీఆర్ క్యాబినెట్లో కేవలం ఒకే ఒక్క ఎస్సి మంత్రి ఉన్నారని కానీ బీజేపి కేంద్ర కేబినెట్లో 12 మంది ఎస్సీ మంత్రులు ఉన్నారన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే దళిత, మైనార్టీ, ఆదివాసి వీర్లలను రాష్ట్రపతి పదవికి ఎంపిక చేసిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందని అన్నారు. అనంతముందు వడ్డే మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆస్ట్రేలియా గ్రామాన్ని ఎమ్మెల్యే షకీల్ దత్తత తీసుకొని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళయిన నిర్మించారా.. అని ప్రశ్నించారు. రాజకీయంగా విమర్శిస్తే వ్యక్తిగతంగా మాట్లాడడం అయన దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఎస్సారెస్పీ నీటిని మహారాష్ట్రకు తరలివేయడకు సీఎం హామీ ఇచ్చారని, తన దత్తత గ్రామానికి ఎస్సారెస్పీ నుండి సాగునీటిని ఎమ్మెల్యే షకీల్ తీసుకురావాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ శీధర్, సర్పంచ్ ల ఫోరం సుధాకర్, సరిన్, ఎంపీటీసీ రాధ, ప్రధాన కార్యదర్శులు ఆనంద్, రామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ శైదిక్ కుమార్, పిల్లి శ్రీకాంత్, వంశీ మోహన్, రచు సుదర్శన్, మువ్వ నాగేశ్వరరావు, నారాయణరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ లు,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యమృతి

- భర్త పరిస్థితి విషమం
- పలువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-దేవరపల్లి

ఇండల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రయాన్ పల్లి గ్రామ సమీపన జాతీయ రహదారి 44పై కారు టిప్పర్ ను ఢీకొన్న సంఘటనలో ఒకరు అక్కడికక్కడ మృతిచెందగా చలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ నరేష్ కుమార్, స్థానికుల వివరాల ప్రకారం.. వనేటి రాములు, భార్య కూతురు తో కలిసి టిప్పర్ పై కామారెడ్డి జిల్లా లోని దేవునిపల్లి కి వెళ్లి తిరిగి నిజామాబాద్ జిల్లా లోని వారి స్వగ్రామం ధర్పల్లికి వస్తున్నారు. చంద్రయాన్ పల్లి గ్రామానికి సమీపంలో హైదరాబాద్ నుండి డిచ్ పల్లి వైపు వస్తున్న కారు వెనుక నుండి ఢీకొన్నది. ఢీకొనడంతో ట్రిచక్ర వాహనంపై ఉన్న రాములు, భార్య సత్తెవ్వ(30) కూతురు ప్రియా రోడ్డు కింద పంట పొలాల్లోకి వెళ్లి పడిపోయారు. కారు చల్లీలు కొడుతూ పంట పొలాల్లోకి వెళ్లింది. కారులో ఉన్న ముగ్గురు మహిళలు, డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో డోల్ షాజా హైవే అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. ఇదే విషయమై ఎస్సైను సంప్రదించగా ఇంకా ప్రాణపాయ లేదని తెలిపారు. సత్తెవ్వ అక్కడికక్కడే మృతి చెందగా రాములు, ప్రియా పరిస్థితి విషమంగా ఉందన్నారు. కారులోని మహిళల పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం.. ఆదర్శనీయం

- సేవాలాల్ జయంతి వేడుకలు
- భోగ్‌బండార్ నిర్వహించిన గిరిజనులు

నవతెలంగాణ-దేవరపల్లి

దేవ్‌పల్లి:బంజరలోయి మండలకేంద్రం, దేవ్‌పల్లి మండల బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగ్ బండార్ నిర్వహించి సేవాలాల్ మహారాజ్‌కు నైవేద్యం సమర్పించారు. అల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు తారాచంద్ నాయక్, చంద్రు నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులు సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ప్రభుత్వం ఫిబ్రవరి 15న అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అంతకుముందు డీజేలతో ర్యాలీ నిర్వహించి సంబరాలు నిర్వహించారు. ఇందల్‌వాయి మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఆర్థిక ప్రజారోక సంఘం సభ్యులు, జిల్లా బంజారిక్ సంఘం ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్, ఎంపీపీ బదావత్ రమేష్ నాయక్, బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు బలరాం నాయక్, తుకారాం, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు మండల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ :భారతీయ జనతా గిరిజన మోర్చా పట్టణ శాఖ ఉపాధ్యక్షులు గూగులోత్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో పెర్కిట్ లోని పాడ్లమెంట్ నగర ప్రధాన కార్యదర్శి ఆనంద్ , మేఘవత్ దినేష్ నాయక్ , లాలా నాయక్ , సాయిలు , పాండు , రమేష్ నాయక్ , లాల్ సింగ్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు

ఏర్గట్ల:మండలంలోని బట్టాపూర్ తండాలో సంత్ సేవాలాల్ 284వ జయంతిని బంజారాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ... బంజారా సామాజిక్ సన్నాహకులో నడిపించి హైందవ ధర్మం గొప్పతనం విశ్వవ్యాప్తం వ్యాప్తిచేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏర్గట్ల మండలాధ్యక్షుడు మూడ్ గంగారాం, మూడ్ దిన్న రాజా నాయక్, బుక్య శివ, బుక్య నారాయణ, బంజారాలు పాల్గొన్నారు.

సిరికొండ:గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ అని జడ్పిటిసి మాన్సింగ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బంజారా భవనంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో బంజారాలు సభ్యులు ధర్మపురి అరవింద్ గమంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలు వేసి మనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భోమ్ బండార్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవాలాల్ చేసిన సేవలను స్మరించుకొని, సేవాలాల్ మహారాజ్ ఆశయాల, ఆదర్శాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీ అన్నారు. కార్యక్రమంలో వివిధ మోర్చాల రాష్ట్ర, ఉర్లు, ఆసెంబ్లీ, మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్:గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సుకోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని, ఆ మహనీయుడి జయంతిని నిజామాబాద్ ఫ్లైఓవర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ రెసిడెన్షియల్ బ్రిజల్ వెల్ఫేర్ కళాశ